తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
16 డిసెంబర్ 2025
పేజీలు : 8
Follow :



## ఆటోల పార్కింగ్ పై డిపో మేనేజర్‌తో
# ఎమ్మెల్యే మక్కాన్ చర్చలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న ఆటోల పార్కింగ్ సమస్యపై సోమవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ డిపో మేనేజర్ తో చర్చించారు.బస్టాండ్‌లోకి లోపలికి %-%బయటకు వెళ్లే బస్సులకు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆటోల పార్కింగ్ నిర్వహించాలన్నారు. క్రమబద్ధమైన పార్కింగ్ విధానాన్ని పాటిస్తూ, ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా సహకరించాలని ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు.ప్రజల సౌకర్యమే ప్రధాన లక్ష్యంగా అందరూ బాధ్యతతో వ్యవహరించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆటో డ్రైవర్ లకు సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన
# అభ్యర్థులనే ఎన్నుకోండి

❑ కాంగ్రెస్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం



వార్తా మెయిన్ పేజీలో

## లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సీనియర్ సిటిజన్‌లు సద్వినియోగం చేసుకోవాలి

○ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల
○ సీనియర్ సిటిజన్‌ల లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించిన జిల్లా జడ్జి



వార్తా మెయిన్ పేజీలో



# పలిగిన పైపు.. పట్టించుకోని మున్సిపాలిటీ..!

### వృధాగా రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు
### మున్సిపాలిటీ నిర్లక్ష్యంపై ప్రజల్లో ఆగ్రహం

**మంథని, (జనంసాక్షి) :**
నీటిని పొదుపు చేయాలి అని చెప్పే పాలకులు, అధికారులు ఆ నీరే వృధాగా రోడ్డుపై ప్రవహిస్తుంటే పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట వీధిలో నాలా పైపు పగిలిపోవడంతో నీరంతా రోడ్డుపై ప్రవహిస్తున్నా సంబంధిత మున్సిపల్ సిబ్బంది పట్టించుకోకపోవడం శోచనీయం. గత మూడు నెలల క్రితం భూమిలోని పైపు పగిలి నీరు వృధాగా పోతుందని, అలాగే నల్లాల ద్వారా నీరు సరిగా రావడం లేదని మున్సిపాలిటీలో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. చివరకు దానిని బాగు చేసే పనికి పూనుకుంటున్నా తరుణంలో దానికి 10 మీటర్ల దూరంలో పైపు పని వారం రోజులు కావస్తున్న పట్టించుకోకపోవడం మంథని మున్సిపాలిటీ నిర్లక్ష్యానికి నిదర్శనం. మున్సిపాలిటీలో పాలకవర్గం లేకపోవడంతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మంథనిలో అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతుంది.

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది

### టిడిపి తరపున గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచులకు, వార్డు మెంబర్లకు, పార్టీ అండగా ఉంటుంది
### కరీంనగర్ టిడిపి పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 15(జనంసాక్షి):**
కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌గా తెలుగుదేశం పార్టీ తరఫున ఘనవిజయం సాధించిన గుర్రం నర్సా గౌడ్ కి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం తరఫున అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ మారకుండా నిబద్ధతతో పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి కృషి చేసిన నరసయ్య గౌడ్ కోడిమ్యాల మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా విజయం సాధించడం తెలుగుదేశం పార్టీ శ్రేణులకు గర్వకారణం. తెలుగుదేశం పార్టీ తరఫున గెలిచిన అభ్యర్థులు గ్రామాల అభివృద్ధికి కృషి చేసి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యం లోనే గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమం పేద ప్రజలకు అందుతుందని మరోసారి నిరూపించి ప్రజలకు చేరువ కావడానికి కృషి చేస్తామని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గడచిన రెండేళ్ల కాలంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమం కుంటు పడిందని అన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఈ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను బిఆర్ఎస్ పార్టీ సొమ్ము చేసుకునే ప్రయత్నాలు చేస్తుందని బిఆరెస్ పార్టీ వారి కుటిల ప్రయత్నాలను సాగనివ్వమని వంచ శ్రీనివాసరెడ్డి అన్నారు. మూడో విడుత జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులు వారి గెలుపు కోసం ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని స్వర్గీయ నందమూరి తారక రామారావు




ఆశయాలను, చంద్రబాబు విజన్ ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతం, పూర్వ వైభవానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులను కోరారు.

# అంతర్గాం మండల సర్పంచ్‌లు వీరే



**రామగుండం, జనంసాక్షి** :అంతర్గాం మండలంలో ఆదివారం రెండవ విడత ఎన్ని కలు ప్రశాంతంగా ముగిసాయి. గత వారం రోజులుగా సర్పంచ్ అభ్యర్థులు హోరా హోరి ప్రచారాలు చేయటంతో. పల్లెలన్నీ సందడిగా మారాయి.ప్రజలు వారి విలువైన ఓటు ద్వారా అభ్యర్తులను ఎన్నుకు న్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు. ఎన్నికల అధికారులు పక్కద్బంది ఏర్పాట్లు చేయటంతో ప్రశాంతంగా ముగిసాయి. మండలంలో 17 వేయిల పై చిలుకు ఓటర్లుండగా. 86.40% పోలయ్యాయి. ప్రజలు ఇచ్చిన తీర్పుతో రాయదండి సర్పంచ్ గా సాదుల స్వప్న. పెద్దంపేట అముల పెద్ద శ్రీనివాస్.టిటిఎస్ అంతర్గాం అంగోతు రవి నాయక్. విలేజీ అంతర్గాం దారవేణి జ్యోతి. కుందనపల్లి అర్కుటీ కొమురయ్య యాదవ్. గోలివాడ కొలిపాక చంద్రారెడ్డి. మొర్మూర్ మగ్గిడి స్వరూప. ఎల్లంపల్లి ఆరుముల్ల మాధవి. బ్రాహ్మణపల్లి గద్దల విమల. పొట్యాల జాడి లోకేష్. ఆకెనపల్లి గాదె స్రవంతి. ఎగ్లాస్పూర్ జూపాక మమత. సోమనపల్లి గుంట బాపు. మద్దిర్యాల ముక్కెర రాజమౌళి. ఈసంపేట దారవేణి సాయి కుమార్ లు నూతన సర్పంచులుగా ఎన్నుకోబడ్డారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు ఎన్నికలు నిర్వహించగా. మధ్యాహ్నం తరువాత లెక్కింపు ప్రక్రియ ప్రారంభించారు. రాత్రి 8 గంటల వరకు పూర్తి ఫలితాలు వచ్చాయి. గెలిచిన అభ్యర్థుల పక్షాన వారి అభిమానులు కుంకుమలు చల్లుకుంటూ. డప్పు చెప్పుల్లు. బానా సంచాలు కాలుస్తూ గ్రామాలలో ఊరేంగింపులు నిర్వహించి సంబరాలు చేసుకున్నారు.

# వీణవంక మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన

## మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



**వీణవంక డిసెంబర్ 15( జనం సాక్షి)** వీణవంక మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ మంత్రి మల్కాజ్గిరి ఎంపీ,ఈటెల రాజేందర్ మండలం లోని పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పానుగంటు దిలీప్, కొండపాక గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఈదునూరి కుమార్, హిమ్మత్ నగర్ లకోట వెంకన్న ,రామకృష్ణాపురం మిట్టపల్లి అనిత,బ్రాహ్మణపల్లి ముడికే కుమార్,నరసింహులపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి రావనవేణ వెంకటస్వామి,కోర్కల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి పూదరి గీత అనిల్ గౌడ్,బేతిగల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి చొప్పరి సారమ్మ సారయ్య సర్పంచి అభ్యర్థులను గెలిపించాలని, వారికి కేటాయించిన గుర్తు మీద ఓటు వేసి వారిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.వారితోపాటు వార్డ్ మెంబర్లను అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.సోమవారం రోజున మండలంలో ఆయా గ్రామాల ప్రజలు ఈటల రాజేందర్ కు డప్పు చప్పులతో పూలు చల్లుతూ మంగళ హారతులతో స్వాగతం పలికిన మండల బిడ్డలు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ : నాతో పాటుగా ఉద్యమంలో పాల్గొన్న బిడ్డలు ఎన్నడూ అటూ ఇటూ కదలకుండా నా వెన్నంటే నడిచారు. 25 ఏళ్లు నా గెలుపులో భాగస్వామ్యమైన ప్రజలు గ్రామ సర్పంచ్ బరిలో నిలిచిన అభ్యర్థులను గెలిపించడానికి ఇక్కడికి వచ్చాను. ఎన్నికలంటే ఎన్ని ప్రలోభాలు ఉంటాయి మీకు తెలియని కాదు ఎన్ని ప్రలోభాలు ఉన్న అంతిమంగా గెలిచేది ధర్మము న్యాయము అని అన్నారు. విద్య,వైద్యం,గ్రామ అభివృద్ధి పనులు ఏమున్నా తోడుగా ఉండి మీకు చేయిస్తామని మాట ఇవ్వడానికి వచ్చాను.వారిని గెలిపించాలని కోరుతున్నాను.వారి వెంట మాడ గౌతంరెడ్డి,మోటం వెంకటేష్, బిజెపి పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

## హాట్రిక్ మాజీ ఎమ్మెల్యే షిండే



**బిచ్కుంద జుక్కల్ డిసెంబర్ (జనంసాక్షి)** స్థానిక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని డోన్ గావ్, సోపూర్ , సావర్గావ్, గుండూర్, లొంగన్ తదితర గ్రామలలో జుక్కల్ మాజీ హాట్రిక్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే షిండే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులకు గ్రామ ప్రజలు మద్దతుగా వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ 420 అమలు కాని హామీలు తప్ప, అభివృద్ధి చేయడంలో శూన్యం అని విమర్శించారు. అదేవిదంగా రాబోయే రోజులో వచ్చేది మన కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వమే అని స్పష్టం చేసారు. కేసీఆర్ అంటేనే సుభిక్షమైన పాలన అని కేసీఆర్ పాలన అంటేనే రైతన్న పాలన అని అన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా సుఖశాంతులతో ఉంటుందని కొనియాడారు. బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, ముఖ్య నాయకులకు గుండూర్ వేదిక ద్వారా బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను నిరంతరం కృషి చేసి వారిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తదనంతరం ఆయన ఆధ్వర్యంలో సావర్గావ్ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారిని ఆయన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నగర సంకీర్తన



**చొప్పదండి, డిసెంబర్ 15( జనం సాక్షి ):** చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో 11 వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ పొన్నం రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు నగర సంకీర్తన ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ పోలోర్ఘు చరణాచార్యులు సమక్షం లో గణపతి , సుబ్రహ్మణ్య అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలకు అయ్యప్ప స్వామి ఆభరణాలకు పూజలు చేసి నగర సంకీర్తన ప్రారంభించారు నగర సంకీర్తనలు అయ్యప్ప స్వామి నామ సంకీర్తనలతో పాటు అయ్యప్ప స్వాములు పేట తుళ్ళి ఆడుతూ నగర సంకీర్తనలు పాల్గొనడంతో పట్టణమంతా అయ్యప్ప శరణు ఘోషలతో మార్మోగిపోయింది .కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు వెంసాని రవీందర్ యాదవ్, గొల్లపల్లి శ్రావణ్ కుమార్ ,గౌరవ సభ్యులు నలుమాచ్ రామకృష్ణ ,బొడిగె వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి చల్ల శివారెడ్డి, ఉపాధ్యక్షులు మరిమడ్ల రాజిరెడ్డి, సత్యనారాయణ, శాంతన్ రెడ్డి ,కోశాధికారి ఐట్ల మల్లేశం ,కార్యదర్శి బత్తిని ప్రశాంత్ ,గురు మునగాల్ మల్లేశం, కళ్లెం ప్రవీణ్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# కమీషనరేట్‌లో మూడవ విడుత ఎన్నికలు జరిగే మండలాలలో 163 బీఎన్ఎస్ఎస్ అమలు



**గోదావరిఖని, జనంసాక్షి** :రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి లో తేది 17-12-2015 నాడు గ్రామ పంచాయతీ ఎన్ని కలు ఫేజ్-%III% సందర్భంగా ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ ఉత్తర్వులు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా జారీ చేశారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మూడవ విడత సుల్తా నాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల మండలాలలో మంచిర్యాల జోన్ పరిధిలో భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి మండలాలలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి పైన తెలియజేసిన ప్రాంతాలలో సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలులో ఉంటుంది.రామగుండం కమిషనరేట్ పరిధిలో 5 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రజలు గుమిగూడ కూడదని, సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే చట్టబద్ధమైన సమావేశాన్ని నిర్వహించాలి. ఇట్టి ఉత్తర్వులు 15.12.2025 సాయంత్రం 05:00 గంటల నుండి 17.12.2025 ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయి ఫలితాలు వెల్లడి వరకు అమలులో ఉంటుంది. ఆదేశాలను ఉల్లంఘించే ఏ వ్యక్తి అయినా చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడును అని రామగుండం పోలీస్ కమీషనర్ తెలపడం జరిగింది.

## గ్రామాలు అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

# సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కాంతారావు




**బిచ్కుంద మద్నూర్ డిసెంబర్ (జనంసాక్షి)** గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. మద్నూర్ మండల కేంద్రము, జుక్కల్ మండలం పెద్ద గుల్ల మరియు తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధికార పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే గ్రామానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేరును ఉపయోగించి కొంత మంది వ్యక్తులు ఓట్లు అడుగుతున్నారని, అటువంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీ అధికారికంగా బలపర్చిన అభ్యర్థికే మద్దతు ఇవ్వాలని కోరారు.

# గెలిచిన వార్డ్ మెంబర్లకు ఎమ్మెల్యే ఘన సన్మానం



**రాయికల్ డిసెంబర్ (జనం సాక్షి):**జగిత్యాల నియోజకవర్గ పరిధిలో గెలుపొందిన సర్పంచ్లు, వార్డు సభ్యులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు కండువాలు కప్పి, శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శీను బాబు ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులకు కాంగ్రెస్ పార్టీ మంథని డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మంతని సత్యం, ఎస్సీ సెల్ మంథని మండల అధ్యక్షులు మంతని రాకేష్ ఆధ్వర్యంలో కాసిపేట వెంకటమ్మ )సత్యనారాయణ(మల్లేపల్లి),నాథరీ లతా శ్రీనివాస్(నగరంపల్లి)సాలువల తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంథని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు మెంబర్ శశిభూషణ్ కాచే, ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మాజీ చైర్మన్ ఆకుల కిరణ్, ఏఎంసి డైరెక్టర్ కనువేన ఓదెలు, మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.సల్మాన్, కేబుల్ కుమార్ నాయకులు మంథని కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# నూతన సర్పంచులను సన్మానించిన

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి

**ఎడపల్లి, డిసెంబర్ 15 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలంలో గెలుపొందిన బీజేపీ ఎడపల్లి, తానాకలాన్ గ్రామ సర్పంచులు, వార్డ్ మెంబర్లను సోమవారం సూర కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా నూతన ప్రజాప్రతినిధులను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేడపాటి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, నూతన సర్పంచులు ఉప సర్పంచులు వార్డ్ మెంబర్లు బాధ్యతాయుతంగా గ్రామాలలోని సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎడపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జెండాను సర్పంచ్ గా ఎగురవేయడం చరిత్ర రాయడమేనని ఆయన స్పష్టం చేశారు. రానున్న సంస్థ గత ఎన్నికలలో సైతం బిజెపి నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేసే బిజెపి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని మేడపాటి ప్రకాశ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో తానాకలాన్ సర్పంచ్ గెంటే అలేఖ్య శ్రీనివాస్, ఉప సర్పంచ్ చింతల్ వారి రవి, వార్డ్ మెంబర్స్ అసది సాయిలు, మెట్టు శ్రీకాంత్, గుండ లక్ష్మి, మంగల్వాడు దేవెందర్, గెంటే కవిత, కాలంచ శ్రీకాంత్, అగుర్త వినోద్, గుండారం లక్ష్మి, టేకులపల్లి వినోద్, కమలాకర్, చిన్నరెడ్డి, బంజ గంగాధర్, గుండా శ్రీనివాస్, ఇసపల్లి గంగారం, సాయి కిరణ్, నిఖిల్, శషికాంత్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచిన "కృష్ణవేణి" కుసుమాలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల నందన గార్డెన్స్ లో ఇటీవల నిర్వహించిన వేదిక్ మ్యాథ్స్, అబాకస్ జిల్లాస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి వేదిక్ మ్యాథ్స్ లో ప్రథమ స్థానం లో 8వ తరగతి చదువుతున్న సాగర్ల. రమ్య , అబాకస్ లో ప్రథమ స్థానంలో 5వ తరగతి చదువుతున్న బిరుక శ్రీవాణి, ద్వితీయ స్థానంలో 4వ తరగతి చదువుతున్న శాన్వి శ్రీ లతో పాటు కాన్సోలేషన్ విభాగంలో రియా అర్బా, సాయి వర్షిణి, రిషి, రంజిత్ కుమార్, తేజ శ్రీ, లోహిత లు బహుమతులు పొందారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఈ విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, వారి విజయం నకు కారణమైన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మేడపాటి ప్రకాష్ రెడ్డి సమక్షంలో


## బీజేపీలో చేరిన కాంగ్రెస్ నాయకుడు ఆత్మేల శ్రీనివాస్




**బోధన్, డిసెంబర్ 15 ( జనం సాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆత్మేల శ్రీనివాస్ సోమవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఆయన వెంట బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, ఎడపల్లి సర్పంచ్ కందకట్ల రాంచందర్, బీజేపీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కూరెళ్ల శ్రీధర్, బోధన్ రూరల్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, బీజేపీ బోధన్ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపి కిషన్, సాలూర మండల అధ్యక్షులు రావుబా గంగాధర్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి జంగం వెంకటేష్,బీజేపీ సీనియర్ నాయకులు గుంత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ ఆలయంలో నూతన పాలకవర్గ సభ్యుల ప్రత్యేక పూజలు

### ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్న సర్పంచ్ మార్క రాజకుమార్ గౌడ్



**చిగురుమామిడి డిసెంబర్ 15(జనంసాక్షి):**మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే అమ్మవారిగా పేరొందిన మండలంలోని కొండాపూర్ గ్రామ కనకదుర్గమ్మ ఆలయంలో ఆ గ్రామ సర్పంచ్ మార్క రాజ్ కుమార్ గౌడ్,ఉప సర్పంచ్ బింగి రాజేంద్రప్రసాద్,వార్డ్ సభ్యులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన సర్పంచ్, వార్డు సభ్యులకు ఆలయ చైర్మన్ గాజుల మహేందర్ దంపతులు ఘన స్వాగతం.ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గాజుల మహేందర్ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.మార్క రాజకుమార్ గౌడ్ సర్పంచ్ గా విజయం సాధించాలని మహేందర్ అమ్మవారికి ముడుపు చెల్లించారు. అనంతరం ఆలయ చైర్మన్ మహేందర్ ఆలయఅభివృద్ధి విషయమై సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు నుండి ఆలయం వరకు సిసి రోడ్డు నిర్మాణం,ఆలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తానని సర్పంచ్,వార్డు సభ్యులు తెలిపారు.ఎంతో ఘన చరిత్ర కలిగిన పెరుమల్ల గుట్ట ఆంజనేయస్వామి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుడాల ఉమా శ్రీనివాస్,కనగండ్ల సునీల్, శనిగరం రాజయ్య,బింగి మాధవి గణేష్,రెడ్డి అయిలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి చుక్కలు చూపించాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్ రెడ్డి

**బోధన్, డిసెంబర్ 15 ( జనంసాక్షి ) :** బోధన్ నియోజకవర్గంలో నూతనంగా ఎంపిక అయిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చుక్కలు చూపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం బోధన్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన ప్రజాప్రతినిధులను బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేడపాటి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, బోధన్ నియోజకవర్గంలో గతంలో బిజెపికి సంస్థాగత ఎన్నికలలో ఎవరు కూడా నిలబడకపోవడంతో పాటు గెలిచిన దాఖలాలు లేవని అయితే ప్రస్తుతం అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి ధీటుగా నియోజకవర్గంలో ఎంతోమంది బిజెపి ప్రజాప్రతినిధులు గెలవడం జరిగిందన్నారు. బిజెపి నాయకులు మాట ఇస్తే నిలబెట్టుకుంటారని నమ్మకంతోనే ప్రజలు ఓటు వేసి మెజార్టీ సర్పంచు వార్డు మెంబర్లను గెలిపించడం జరిగిందని అందువల్ల నూతన ప్రజాప్రతినిధులు ఎంతో బాధ్యత విధంగా విధులు నిర్వహించాలన్నారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి




చుక్కలు చూపించే విధంగా ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని అప్పుడే బిజెపి అంటే ప్రజల్లో మరింత నమ్మకం పెరుగుతుందని మేడపాటి ప్రకాష్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపికిషన్, బోధన్ మండల అధ్యక్షులు సుదర్శన్, సాలూర మండల అధ్యక్షులు రావుబా గంగాధర్, ఎడపల్లి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి కూరేళ్ల శ్రీధర్, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామచందర్, గుంత గంగాధర్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన ప్రజాప్రతినిధులను సన్మానించిన బిఆర్ఎస్ మండల కన్వీనర్



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొం దిన పెంచికల్ పేట్ సర్పంచ్ పల్లె మాధవి - నారాయణ లతో పాటు, పెంచికల్ పేట్ గ్రామ వార్డు సభ్యులను, అలాగే పేరపల్లి గ్రామ ఉప సర్పంచ్ ఎరుకల పల్లవి తో పాటు వార్డు సభ్యులను, సిద్ధిపల్లె వార్డు సభ్యులను బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ సోమ వారం వారిని మర్యాద పూర్వకంగా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో అధిక సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోధూరు వాసికి డాక్టరేట్ అవార్డు

**మెట్ పల్లి డిసెంబర్ 15 (జనం సాక్షి)**జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని గోధుర్ గ్రామానికి చెందిన బూరం సంజీవ్ సీనియర్ జర్నలిస్టుకు టోలాస మెక్సికో (అమెరికా) యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డు ని 14వ తేదీన ఔరంగాబాద్ లో ప్రధానం చేయడం జరిగింది.బూరం సంజీవ్ గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగుతూ ప్రజా సమస్యలపై అనేక కథనాలు రాసినందుకు గౌరవ డాక్టరేట్ అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం బూరం సంజీవ్ టీ యు డబ్ల్యు జే (ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఉన్నారు. ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ రావడానికి కృషి చేసిన యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ కాయితి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు మాసుల తదితరులు పాల్గొన్నారు.




## సింగరపు అశోక్‌కు బెస్ట్ కరస్పాండెంట్ అవార్డు ప్రదానం



**మల్లాపూర్ డిసెంబర్15 (జనం సాక్షి)** ఈటి టెక్ ఎక్స్ ఎక్స్పో బ్రెయిన్ ఫీడ్ కార్యక్రమం స్కూల్ ఫస్ట్ యాప్, ట్రస్మా సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ లో 13 డిసెంబర్ రోజున జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎక్స్పో ను ఆరంభించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా మల్లాపూర్ వికాస్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ సింగరపు అశోక్ కి స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ అవార్డును అందజేశారు. సింగరపు అశోక్ రాష్ట్ర సలహాలుగా సేవలు అందిస్తూ ఉన్నారు. ఈ సందర్భంగా ట్రస్మా సభ్యులు వారిని అభినంది ంచారు. ఈ కార్యక్రమాలు నిసా సలహాదారు డాఎం జె. ఎస్. పరంజ్యోతి' ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, వాధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు లు పాల్గొన్నారు. సింగరపు అశోక్ గత 25 ఏళ్లుగా మల్లాపూర్ మండల కేంద్రంలో పాఠశాల నడుపుతూ విద్యారంగంలో కృషి చేస్తూ ఉన్నారు. వీరి వద్ద చదువుకున్న వారు ఎందరో విద్యార్థులు ఉన్నత స్థానాలలో స్థిరపడినారు. గతంలో అశోక్ ఎన్నో పలు పురస్కారాలను అందుకున్నారు.

## నెహ్రూనగర్ ఉప సర్పంచ్‌ను సన్మానించిన మాజీ ఎంపీపీ



ఎడపల్లి, డిసెంబర్ 15 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండలం మాజీ ఎంపీటీసీ, మండల మాజీ వైస్ చైర్మన్, ప్రస్తుత ఉప సర్పంచ్ ఇమ్రాన్ ఖాన్ ను సోమవారం ఎడపల్లి మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్ తో పాటు టిఆర్ఎస్ నాయకులు షేక్ జావీద్ బాబా, నాగరాజు, ముత్తెన్నలు కలిసి అభినందనలు తెలిపారు.

# ఎక్సలెన్స్ అవార్డు రావడం సంతోషకరం

## పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్



**సుల్తానాబాద్,డిసెంబర్ 15(జనంసాక్షి) :** స్కూల్స్ ఎక్సలెన్స్ అవార్డు లభించడం ఎంతో సంతోషకరమైన విషయమని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ అన్నారు.శనివారం హైదరాబాద్ లో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఎట్ టేక్ స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు' కార్యక్రమంలో సుల్తానాబాద్‌లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు దక్కింది. సోమవారం పాఠశాల వేదికగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ లకు పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు అందించాలనే లక్ష్యంతో పాఠశాల ముందుకు సాగుతోందని తెలిపారు. ఉపాధ్యాయుల అంకిత భావం, ప్రిన్సిపల్ కృష్ణప్రియ నాయకత్వం,విద్యార్థుల కృషి ఫలితంగానే ఈ అవార్డు లభించిందన్నారు.భవిష్యత్తులో మరింత మెరుగైన విద్యా ప్రమాణాలు నెలకొల్పి, జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించే దిశగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ అవార్డు పాఠశాల సిబ్బందికి, విద్యార్థులకు మరింత ఉత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కాట్నపల్లిలో గెలుపు దిశగా కలువల అనూష శ్రీనివాస్

## ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం



**సుల్తానాబాద్,డిసెంబర్ 15(జనంసాక్షి) :** కాట్నపల్లి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా ఏర్పాటు చేసేందుకు నిర్విరామంగా కృషి చేస్తానని కాట్నపల్లి సర్పంచ్ అభ్యర్థి కల్వల అనూష శ్రీనివాస్ ఇంటింటా తిరిగి సోమవారం ప్రచారం నిర్వహిం చారు. తనకున్నటువంటి రాజకీయ పరిజ్ఞానంతో కాట్నపల్లి గ్రామానికి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తానని, సీసీ రోడ్లు డ్రైనేజీలు మంచినీటి సౌకర్యం వీధి దీపాలే కాకుండా కాట్నపల్లి గ్రామ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చినా ఆదుకుంటానని కలువల అనూష శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే కాట్నపల్లి గ్రామ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. తనకున్నటువంటి రాజకీయ పరిజ్ఞానంతో కాట్నపల్లి గ్రామంలో పరిష్కారం కానీ గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్నటువంటి సమస్యలపై దృష్టి సారించి ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తానని కల్వల అనూష శ్రీనివాస్ తెలిపారు. ఆశతో కాదు ఆశయంతో మీ ముందుకు వస్తున్నానని,రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆదరించి గెలిపిస్తే పాలకూడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానన్నారు. గతంలో ఎంపీటీసీగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయానని, అయినా కానీ ప్రజా జీవితంలో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నానని అన్ని వర్గాలు ఆదరించి తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేస్తే కాట్నపల్లి గ్రామ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని కల్వల అనూష శ్రీనివాస్ వేడుకున్నారు. మొట్టమొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి సుశిక్షితుడైన కార్యకర్త నుండి పనిచేస్తున్న తనను ఆదరించి సర్పంచ్గా ఉంగరం గుర్తుపై ఓటు వేసి ఎన్నుకోవాలని కలువల అనూష శ్రీనివాస్ ప్రజలను వేడుకున్నారు.

# విజయం దిశగా బొంతకుంటపల్లి సర్పంచ్ అభ్యర్థి లింగంపల్లి కొమురయ్య

సుల్తానాబాద్,డిసెంబర్ 15(జనంసాక్షి) : బొంతకుంటపల్లి సర్పంచ్ అభ్యర్థి లింగంపల్లి కొమురయ్య సోమవారం ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేయాలని పెద్ద ఎత్తున మహిళలతో ర్యాలీ నిర్వహించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగంపల్లి కొమురయ్య మాట్లాడుతూ బొంతకుంటపల్లి గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. బొంతకుంట పల్లి గ్రామ సమస్య నా సమస్యగా స్వీకరించి ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవ చేస్తానని, ఆదరించి ఈ నెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని లింగంపల్లి కొమురయ్య ప్రజలను వేడుకున్నారు.



# తోగరాయిలో,గెలుపు దిశగా ఉట్కూరి తిరుమల శ్రీనివాస్ గౌడ్



**సుల్తానాబాద్,డిసెంబర్ 15(జనంసాక్షి) :** తొగర్రాయి గ్రామప్ర పజల ఆశీర్వాదంతో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కొరకు చిరస్థాయిలో నిలిచిపోయే పనులను కచ్చితంగా చేస్తానని, తొగర్రాయి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా మీ ముందుకు వస్తున్నానని గ్రామ అభివృద్దే లక్ష్యంగా,కృషి చేస్తానని తొగర్రాయి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉట్కూరి తిరుమల శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు. సోమవారం ప్రచారం చివరి రోజైన సోమవారం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి ప్రచారం చేస్తూ బ్యాటు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీ తో గెలిపించాలని గ్రామ అన్ని వర్గాల ప్రజలను కోరారు. గ్రామ అభివృద్ధికి ఆశతో కాకుండా ఆశయంతో ముందుకు వస్తున్నానని గతంలో తాను ఎంపీటీసీగా పనిచేసి, ఈ ప్రాంతానికి అనేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి చేశానని గుర్తు చేశారు. తిరిగి మరొక్కసారి అవకాశం కల్పించి సర్పంచ్ గా గెలిపిస్తే తొగర్రాయి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిదెందుకు గ్రామ ప్రజలు సహకరించి తన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో జరిగే ప్రతి పనులను యువతతో పాటు గ్రామస్తులకు తెలియపరుస్తామని, ఓపెన్ జిమె ఏర్పాటు కృషి చేస్తామని ఉపాధి హామీ పథకం ద్వారా కాలువలు చెరువులను శుభ్రపరస్తామని అత్యధికమైన అభివృద్ధి చేసి చూపిస్తామని, హామీ ఇచ్చారు. గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాల తోపాటు కనీస సౌకర్యాలు కల్పిస్తూ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఊట్కూరి తిరుమల శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.ఇచ్చిన పనులు నెరవేరుస్తానని బ్యాటు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఇంటింటా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

# సౌమ్యుడు కడారి అశోక్ రావు కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



**సుల్తానాబాద్,డిసెంబర్ 15(జనంసాక్షి) :** సౌమ్యుడు అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన వ్యక్తి కడారి అశోక్ రావు కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే సుద్దాల గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తుందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా సోమవారం గుజ్జుల రామకృష్ణారెడ్డి కడారి అశోక్ రావు కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించిన అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉందని ముఖ్యంగా గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయి అంటే కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులేనని రాష్ట్ర ప్రభుత్వం కేవలం ప్రచారానికి పరిమితం అవుతుందని తెలిపారు. కడారి అశోక్ రావు ఎలాంటి కుట్ర,కుతంత్రాలు లేని వ్యక్తిగా గుర్తింపు ఉందని, సుద్దాల గ్రామంలో ఇల్లు ఉందని స్థానికంగా లేకపోవడం లేదన్న పదానికి అర్థం లేదని పేర్కొన్నారు. సుద్దాలకు సుల్తానాబాద్ కు కేవలం ఐదు నిమిషాల ప్రయాణం మాత్రమేనని రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. గతంలో అశోకరావు గ్రామ సర్పంచ్ గా పోటీ చేసి ఓటమిపాలు కావడం జరిగిందని, నేటి సర్పంచ్ ఎన్నికల్లో కడారి అశోక్ రావు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి సుద్దాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అభివృద్ధితోపాటు గ్రామపంచాయతీ కార్యాలయాలలో పనిచేసే కార్మికుల వేతనాలు కూడా చెల్లిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఇందిరమ్మ ఇళ్లలో కూడా కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని ప్రజలు గమనించాలని తెలిపారు.తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సడక్ యోజన పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు వేసి ప్రజలకు సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు. సుద్దాల గ్రామంలో పోటీ చేసే నాయకులకు కత్తెర పెట్టాలంటే కత్తెర గుర్తుకు ఓటు వేసి అశోక్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించాలని గుజ్జుల రామకృష్ణారెడ్డి ప్రజలను కోరారు. ఈ సందర్భంగా సుద్దాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి కడారి అశోక్ రావు మాట్లాడుతూ తనను సర్పంచ్గా గెలిపిస్తే సుద్దాల గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా జిల్లాలోనే సుద్దాల గ్రామపంచాయతీ ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బిజెపితోనే సాధ్యం అవుతుందని అశోక్ రావు తన ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. ఈనెల 17న జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు అన్ని వర్గాల ప్రజలు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే సుద్దాల గ్రామ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని అశోక్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, సామాజిక సేవకులు గుజ్జ విజయ్ రావు, బిజెపి నేతలు కూకట్ల నాగరాజు, గజబింకార్ పవన్, గుడ్ల వెంకటేష్, కందునూరి కుమార్ తో పాటు మహిళలు యువకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కడారి అశోక్ రావు కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

# గెలిచిన వార్డ్ మెంబర్లకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఘన సన్మానం



**రాయికల్ డిసెంబర్ (జనం సాక్షి):** జగిత్యాల నియో జకవర్గం పరిధిలో గెలుపొందిన సర్పంచ్లు, వార్డు సభ్యులను మాజీ మంత్రి జీవన్ రెడ్డిఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. జగిత్యాల పట్టణంలోని ఇందిరా గాంధీ భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు కండువాలు కప్పి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకోసం పనిచేసే వారిని గెలిపించండి

## ఎల్లయ్య

**గంభీరావుపేట డిసెంబర్ 15 (జనం సాక్షి):** గంభీరావుపేట మండల లోని లింగన్నపేట గ్రామంలో సర్పంచ్ , గెలుపు కోసం చివరి రోజు ప్రచారంలో భాగంగా సోమవారం రోజు ఎల్లయ్య మాట్లాడుతూ లింగన్నపేట అభివృద్ధి కొరకు గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై నేడు ఎంతైనా ఉందన్నారు.అనంతరం గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా రాజీలేని పోరాటాలు చేసే అభ్యర్థులను ప్రజలు పార్టీలకతీతంగా గెలిపించాలని కోరారు మీ అమూల్యమైన ఓటు బ్యాటు గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరారు



# కల్దుర్కి గ్రామ సర్పంచ్ ఓట్ల లెక్కింపును తిరిగి చేపట్టాలి

## కలెక్టర్ కు మేడపాటి ప్రకాష్ రెడ్డి ఫిర్యాదు



**బోధన్, డిసెంబర్ 15 ( జనంసాక్షి ) :** కల్దుర్కి గ్రామ సర్పంచ్ ఓట్ల లెక్కింపును తిరిగి చేపట్టాలని కోరుతూ సోమవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామ సర్పంచ్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో తీవ్ర అవకతవకలు జరిగినట్లు ఆరోపిస్తూ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి నేతృత్వంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మొదటి విడత ఎన్నికల్లో కల్దుర్కి గ్రామ ఎన్నికల్లో ఆరుగురు అభ్యర్థులు పోటీ చేయడం జరిగిందని, ఓట్ల లెక్కింపులో బీజేపీ అభ్యర్థి న్యాలం శ్రీనివాస్ (గుర్తు: టీవీ రిమోట్) మరియు అధికార పార్టీ అభ్యర్థి జొన్నల నరేందర్ రెడ్డి (గుర్తు: ఫుట్‌బాల్) ఇద్దరికీ సమాన ఓట్లు వచ్చినట్లు ప్రకటించారు.అయితే, చెల్లని ఓట్లను జొన్నల నరేందర్ రెడ్డికి జోడించడం ద్వారా ఎన్నికల నిర్వహణ అధికారి అనైతికంగా వ్యవహరించారని మేడపాటి ఆరోపించారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు అధికారుల దుర్వినియోగం తో బలవంతంగా అధికార పార్టీ అభ్యర్థి పేరు ప్రకటించడం జరిగిందన్నారు. ప్రజలందరి కొరక మేరకు న్యాయబద్ధంగా రీకౌంటింగ్ నిర్వహించాలని కలెక్టర్‌ను కోరారు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టాలని, పారదర్శకంగా మళ్లీ ఓట్ల లెక్కింపు జరపాలని విజ్ఞప్తి చేశారు. లేనిచో న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు. ఆయన వెంట బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, ఎడపల్లి సర్పంచ్ కందకట్ల రాంచందర్, బీజేపీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కూరెళ్ల శ్రీధర్, బోధన్ రూరల్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, బీజేపీ బోధన్ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపి కిషన్,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి జంగం వెంకటేష్,బీజేపీ సీనియర్ నాయకులు చీలం భాస్కర్ రెడ్డి,కల్దురికి సర్పంచ్ అభ్యర్థి న్యాలం శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ మాధవ రావు, బూత్ అధ్యక్షులు శివ, రాం గొండ, వార్డ్ మెంబెర్స్ మహేష్, బీజేపీ నాయకులు వినోద్, మోహన్,గంగాధర్ తదితరులు ఉన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ధ్యేయం

### ఖానాపూర్ సర్పంచ్ అభ్యర్థి లోక అశోక్ రెడ్డి



**ఆర్మూర్, డిసెంబర్ 15(జనంసాక్షి):** ఖానాపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ధ్యేయమని సర్పంచ్ అభ్యర్థి లోక అశోక్ రెడ్డి అన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో టీవీ రిమోట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్నందున గ్రామస్తులందరూ ఓట్లేసి గెలిపించాలన్నారు.తాను గెలిస్తే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి మద్దతుతో ప్రభుత్వ నిధులు మంజూరు చేయించి గ్రామాభివృద్ధికి పాటుపడతా నన్నారు. గ్రామంలో ఇప్పటికే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించానని వివరించారు.అదేవిధంగా సర్పంచ్ గా గెలుపొందితే అరులైన వారందరికీ పింఛన్లు,రేషన్ కార్డులు మంజూరు చేయిస్తానన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, మురికి కాలువలు నిర్మించడానికి కృషి చేస్తానన్నారు. కాబట్టి గ్రామస్తులందరూ టీవీ రిమోట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.

## 7వ వార్డు మెంబర్గా నన్ను ఆశీర్వదించండి..

### దోసల నీలిమ .. వెంకట్ రాజం..



**గంభీరావుపేట డిసెంబర్ 15( జనంసాక్షి)** గంభీరావుపేట మండల కేంద్రంలోని 7వ వార్డ్ మెంబర్గా ఇంటింటి ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ చేసినటువంటి గ్రామాల అభివృద్ధి చూసి అలోచించి ఓటు వేయాలని వాడలో ఏ సమస్య వచ్చినా ముందుండి తీరుస్తానని తప్పకుండా మీ ఆశీర్వాదం మాపై ఉండాలని నాకు ఒక్క అవకాశం 7వ వార్డు అభివృద్ధి కొరకై యువత ఆలోచించి కేటీఆర్ కెసిఆర్ చేసినటువంటి అభివృద్ధిని చూసి"స్టూల్" గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తా..

## గ్రామాల ముఖ చిత్రాన్ని మార్చింది బిఆర్ఎస్ అభ్యర్థి భూషవేణి ఎల్లయ్య..

గంభీరావుపేట డిసెంబర్ 12 (జనం సాక్షి)బీ లింగన్నపేట సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న భూషవే ఎల్లయ్య ప్రజల అభివృద్ధి ఆశయాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారంలో భాగంగా శు క్రవారం రోజు ప్రచారంలో ఎల్లయ్య మాట్లాడుతూబి లింగన్నపేట ఐదేళ్లపాటు ఆలయ చైర్మన్ గా చేశానని, ఒక్క అవకాశం లింగన్నపేట అభివృద్ధి కొరకు ఇవ్వాలంటూ, కెసిఆర్ కేటీఆర్ చేసినటువంటి మండల అభివృద్ధి పనులు చూసి ఆలోచన చేసి మరి ముఖ్యంగా యువత ఓటు వేయాలని "మీ నమ్మకం" తో ముందుకు వస్తున్నాను అనే నినాదంతో సాగుతున్న తన ప్రచారంలో, గ్రామంలోని ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామ సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఏ సమస్య వచ్చిన ముందుండి తీరుస్తానని నాకు ఒక్క అవకాశం ఆలోచన చేసి అభివృద్ధి వైపు ఓటు వేయాలని గ్రామంలో ఉన్న కోతులను పట్టిస్తానని తెలిపారు మీ సేవలో నిలబడేందుకు నాకు అవకాశం ఇవ్వండి" "లేడీ పర్స్" గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామస్థులను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.



# ఒక్క అవకాశం ఇవ్వండి,అభివృద్ధి చేసి చూపిస్తా..

## బాలరాజు దేవ గౌడ్



**గంభీరావుపేట డిసెంబర్ 15 (జనంసాక్షి)** గంభీరావుపే మండలంలోని లింగన్నపేట పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాలరాజు దేవగౌడ్ పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ అభివృద్ధిపై పలు కీలక హామీలు ఇస్తూ, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మాట్లాడుతూ, "ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా" అని బలంగా చెప్పారు. లింగన్నపేటగ్రామ పంచాయతీ అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేస్తానని మాటిచ్చారు. కేవలం ఎన్నికల హామీలు ఇవ్వడం కాకుండా, గ్రామస్థాయిలో నిజమైన మార్పును తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకంగా పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి నిర్ణయంలోనూ గ్రామ ప్రజల భాగస్వామ్యాన్ని తీసుకుంటానని తెలిపారు. ఈ నేపథ్యంలో, గ్రామస్తులు తమ ఓటు హక్కు వినియోగించుకుని, తమకు కేటాయించిన 'ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ముస్తఫా నగర్ 8వ వార్డు మెంబర్గా నన్ను ఆశీర్వదించండి..

### కొక్క దేవేందర్ యాదవ్



**గంభీరావుపేట డిసెంబర్ 15(జనంసాక్షి)** గంభీరావుపేట మండల కేంద్రంలోని ముస్తఫా నగర్ గ్రామంలోని 8వ మెంబర్గా ఇంటింటి ప్రచారంలో భాగంగా బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని బిజెపి పార్టీ చేసినటువంటి గ్రామాల అభివృద్ధి చూసి అలోచించి ఓటు వేయాలని వాడలో ఏ సమస్య వచ్చినా ముందుండి తీరుస్తానని తప్పకుండా మీ ఆశీర్వాదం మాపై ఉందాలని నాకు ఒక్క అవకాశం 8 వార్డు అభివృద్ధి కొరకై యువత ఆలోచించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసినటువంటి అభివృద్ధిని చూసి"గ్యాస్ పొయ్యి" గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

### నూతనంగా ఎన్నికైన

# సర్పంచులను సన్మానించిన కేటీఆర్



**కథలాపూర్ డిసెంబర్ 15 (జనంసాక్షి)** వేములవాడ నియోజకవర్గంలోని కథలాపూర్ మండల పలు గ్రామాల లోని ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో భాగంగా గెలుపొందిన సర్పంచులు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ల ఆశీర్వాద సన్మాన కార్యక్రమం లోని ప్రియతమ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ ప్రజలలో ఉందని తెలియజేస్తూ గెలుపొందిన నాయకులను శాల్వాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లోని వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు మరియు మండలంలోని మార్కపెడు మాజీ చైర్మన్ బాపూ రెడ్డి మండల రైతు సంఘం అధ్యక్షుడు గడ్డం భూమారెడ్డి మాజీ జెడ్పి చైర్మన్ తుల ఉమా పలువురు నాయకులు పాల్గొనడం జరిగింది.

# బొమ్మనపల్లి వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుల ఎన్నిక

### అల్లేపు నాగరాజు,గొల్లేన రాజ్ కుమార్ ఏకగ్రీవం..

### 3వ వార్డు సభ్యురాలు తిరుమల ఎన్నికపై హర్షం..





**చిగురుమామిడి డిసెంబర్ 15 (జనంసాక్షి):** వడ్డెర కులస్తుల సమస్యల పరిష్కారం కోసం, వడ్డెర సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని బొమ్మనపల్లి గ్రామ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు అల్లెపు నాగరాజు,గొల్లెన రాజకుమార్ లు తెలిపారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో వడ్డెర సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కుల పెద్ద మనుషులుగా అల్లెపు నాగరాజు,గొల్లెన రాజ్ కుమార్ ను ఎన్నుకున్నట్లు చెప్పారు.తమపై నమ్మకంతో తమను కుల పెద్ద మనుషులుగా ఎన్ను కున్న కుల బంధువులకు వారు ధన్య వాదాలు తెలిపారు. సంఘం సభ్యులకు ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా ముందుం డి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు.వడ్డెర సంఘం కాలనీ అభివృద్ధి కోసం పనిచేస్తామన్నారు .గ్రామ పంచా యతీ ఎన్నికల్లో వార్డు సభ్యుడిగా ఎన్నికైన ఓర్సు సమ్మయ్యలు సంఘం సభ్యులు శు భాకాంక్షలు తెలిపి అభినందించారు. బొమ్మనపల్లి వడ్డెర సంఘంలో 145సభ్యత్వాలు ఉన్నాయని, దాదాపు 40మంది యువకులు యువజన సంఘం పేరుతో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఐక్యమత్యంతో కలిసి ఉంటూ వడ్డెర సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని సమస్యల పరిష్కారానికి నిరంతరం పని చేస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమం లో అల్లెపు సురేష్,3వ వార్డ్ మెంబర్ ఓర్సు తిరుమల సమ్మయ్య, అరీష్, ప్రశాంత్, అరవింద్, రవి, కనుకయ్య, రంజిత్, రాజ్ కుమార్, తిరుపతి, తరుణ్, గణేష్, శ్రీను, అయిలుయ్య, కొమురయ్య, వెంకటయ్య, బాలయ్య, బిక్షపతి, అల్లెపు కొమురయ్య, అల్లేపు సురేష్,కుల సంఘం సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్లపేటలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యాన్ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సర్పంచులు

**చొప్పదండి డిసెంబర్ 15 (జనంసాక్షి):**

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరుట్లపేటలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నూతన సర్పంచులకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి సర్పంచులు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

# సిటీకేబుల్ కెమెరా మ్యాన్ శ్రీనివాస్ కూతురు మృతి..

### ❑ పరామర్శించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ❑ మనాలి ఠాకూర్ దంపతులు..



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం పారిశ్రామిక ప్రాంతం గోదావరిఖని గాంధీనగర్ కు చెందినసిటీ కేబుల్ కెమెరామెన్ అసినిపర్తి శ్రీనివాస్ కూతురు శ్రావ్య(18)సోమవారంఉదయం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించింది. కూతురు శ్రావ్యా మరణించడంతో శ్రీనివాస్ దంపతులు గుండెలు అవిసేలా రోధించారు. విషయం తెలిసిన వెంటనే ముందుగా ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ శ్రావ్య భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి శ్రీనివాస్ కుటుంబాన్ని ఓదార్చారు. అదేవిధంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కూడా శ్రావ్య భౌతిక కాయానికి పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఇంత చిన్న వయసులో ఆమె మరణించడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే అన్నారు. శ్రీనివాస్ కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాధవరావు, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యామ్, సీనియర్ జర్నలిస్టులు, పాత్రికేయ బృందం శ్రావ్య మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటామని వారు అభయమిచ్చారు.ఎమ్మెల్యే వెంట మహంకాళి స్వామి, బొమ్మక రాజేష్, తదితరులు ఉన్నారు.

# ఓగులాపూర్ ఉపసర్పంచ్ గా శంకరి స్వరూప ఎన్నిక..

### వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన స్వరూప..



**చిగురుమామిడి డిసెంబర్ 15 (జనంసాక్షి) :** మండలంలోని ఓగులాపూర్ గ్రామానికి చెందిన శంకరి స్వరూప రాజయ్యను ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా 6వ వార్డులో స్వరూప పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందారు.వార్డు సభ్యురాలుగా గెలిచిన స్వరూపను ఉపసర్పంచ్ గా ఎన్నుకున్నారు.తనపై నమ్మకంతో తనను వార్డు సభ్యురాలుగా ఓట్లు గెలిపించిన వార్డు ప్రజలకు,ఉపసర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు వారు ధన్యవాదాలు తెలిపారు.గ్రామ అభివృద్దే లక్ష్యంగా గ్రామ పాలకవర్గంతో కలిసి పని చేస్తామని స్వరూప తెలిపారు. ఉపసర్పంచ్ గా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని, తనకు అవకాశం ఇచ్చిన ప్రజలకు ప్రజాసేవలో నిమగ్నం అవుతానని చెప్పారు.స్వరూప ఎన్నిక పట్ల ఆ వార్డ్ మహిళలు,ప్రజలు,ఓటర్లు అభినందనలు తెలుపుతూ శాలువాలు కప్పి సత్కరించారు.వార్డు అభివృద్ధితో పాటు గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.



# జూలపల్లి సర్పంచ్ దంపతులను సన్మానించిన పుట్ట మధు

**మంథని, (జనంసాక్షి) :**
స్థానిక సంస్థల ఎన్నికల్లో కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పొలుదాసరి వనిత-సాయికుమార్ గెలుపొందగా వారిని సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.